విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై సీపీఐ నిరసన

విశాలాంధ్ర-మచిలీపట్నం: ఏపీ ఎన్జీవో ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ జేఏసీ అమరావతి పిలుపుమేరకు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ-సీపీఎం ఆధ్వర్యంలో అన్ని కలెక్టర్ కార్యాలయాల దగ్గర ఉద్యోగస్తులకు మద్దతుగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కృష్ణాజిల్లా సీపీఐ కమ్యూనిస్టు సమితి, సీపీఎం సమితి అధ్వర్యంలో బందరు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షవర్గంగా సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సీపీఎం మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి బి.సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న కృష్ణాజిల్లా సీపీఐ ఇన్‌చార్జి కార్యదర్శి టీ తాతయ్య మాట్లాడుతూ సీఎంగా జగన్ బాధ్యతలు స్వీకరించి మూడేళ్లు దాటినా, రాష్ట్రంలోని ఉద్యోగస్తులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై అనేక పోరాటాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిని పెట్టి సమస్యలు పరిష్కరించకపోగా ప్రభుత్వం ఆర్థికంగా దివాలా దిశగా పయనిస్తోందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగస్తుల ప్రధాన సమస్య అయినటువంటి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, కరోనాకాలంలో చనిపోయిన ఉద్యోగస్తులు స్థానంలో వాళ్ల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని, నేషనల్ పెన్షన్ స్కీము విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా సీపీఎం కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఉద్యోగస్తుల, ఉపాధ్యాయుల డిమాండ్లపై పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. నగర ఏఐటీయూసీ నాయకులు ఓఎల్ రావు, నగర సీపీఐ నాయకులు నాగరాజు, కలెక్టర్ కార్యాలయంలో ఏపీ ఎన్జీవో నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. సీపీఐ, సీపీఎం ప్రతినిధి వర్గం వాళ్ల కార్యచరణకు మద్దతు ప్రకటించింది.

ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు రుణాలివ్వండి: కలెక్టర్

విశాలాంధ్ర, మచిలీపట్నం: జిల్లాలో ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్లను కోరారు. శుక్రవారం ఆయన స్పందన సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమీక్షా సమావేశంలో వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన రుణాల మంజూరు పురోగతిపై బ్యాంకు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులతో అనుసంధానమైన ప్రభుత్వ పథకాల రుణాలను అర్హులైన లబ్దిదారులకు అందించడంలో చొరవ చూపి రుణాలను మంజూరు చేయాలని బ్యాంకు అధికారులను కోరారు. గృహ, వైయస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు, జగనన్న తోడు, స్వయం సహాయక సంఘాల రుణాలు, ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, ముద్రా రుణాలు, సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలకు రుణాలు సకాలంలో మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల వద్ద ఉండిపోయిన ఆయా పథకాల లబ్దిదారులు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జగనన్న ఇళ్లు, టిడ్కో గృహాలకు రుణాల మంజూరును వేగవంతం చేయాలని, మరిముఖ్యంగా గుడివాడలోని టిడ్కో గృహాలను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ సుధారాణి, ఎస్బీఐ రీజనల్ మేనేజర్ వివి. ఫణిరామ్ కుమార్, నాబార్డ్ ఏజీఎం మిలింద్ చౌసాల్కార్, ఎల్డీఎం సాయిరామ్, జిల్లా పరిశ్రమల జీఎం వెంకట్రావ్, డిఆర్‌డిఏ పీడీ ప్రసాద్, నగర కమీషనర్ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఏప్రిల్ 3వ తేది నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు 154 కేంద్రాల ద్వారా 30,134 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 3వ తేది నుండి జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3వ తేది నుండి 18వ తేది వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వాహణకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందన్నారు. పరీక్షలకు హాజరయ్యేవారిలో 15,530 మంది బాలురు, 14,604 మంది బాలికలున్నారని, వీరిలో 27,329 మంది రెగ్యులర్ విద్యార్థులు, 2,805 మంది సప్లమెంటరీ విద్యార్థులు కాగా పరీక్షల ప్రశ్నపత్రాలను భద్రపర్చేందుకు 35 పోలీస్ స్టేషన్‌లను స్టోరేజ్ కేంద్రాలగా గుర్తించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు అదనపు అధికారులను, ఐదు ఫ్లైయింగ్ స్కాడ్‌లు, సి కేటగిరి కేంద్రాలకు 14 మంది రూట్ ఆఫీసర్లు, అదనంగా మరో 12 మంది రూట్ ఆఫీసర్లను ఏబీ కేంద్రాలకు నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 1,354 మంది ఇన్విజిలేటర్లను నియమించామని, పరీక్షల అనంతర 19వ తేది నుండి 26వ తేది వరకు స్పాట్ వాల్యేషన్‌కు బిషప్ అజరయ్య పాఠశాలను గుర్తించినట్లు తెలిపారు. పరీక్షల కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేసి 100 మీటర్ల పరిధిలో జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. ఫ్లైయింగ్ స్కాడ్‌లుగా డిప్యూటి తహశీల్దార్లను నియమించాలని జిల్లా రెవెన్యూ అధికారికి సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తుని ఏర్పాటుతో పాటు స్పాట్ వాల్యేషన్ చేసే బిషప్ అజరయ్య పాఠశాల వద్ద 24 గంటలు పోలీస్ పహారా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు చేరవేసేందుకు 12 క్లోజ్డ్ కంటైనర్ వాహనాలను సిద్ధం చేయాలని ట్రాన్స్‌ఫోర్ట్ అధికారికి సూచించారు. ఏప్రిల్ 3 నుండి 18వ తేది వరకు పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షల సమయంలో విద్యార్థులకు అనువుగా ఆయా సమయాల్లో ఆదనపు బస్సులను ఏర్పాటు చేసి హాల్‌టిక్కెట్ ఉన్న విద్యార్థులకు ఉచిత ప్రయాణానికి అనుమతించాలని ఏపీఎస్ఆర్‌టీసీ అధికారులను ఆదేశించారు. పట్టణాల్లో మున్సిపల్, గ్రామాల్లో మండలాభివృద్ధి అధికారులు పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, త్రాగునీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోనికి మొబైల్ ఫోన్‌లను, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, డీఇవో సీవీ.రేణుక, డీటీసీ పురేంద్ర, వీఎంసీ అడిషినల్ కమీషనర్ శ్యామల, ఆర్‌టీసీ డిపో మేనేజర్ ఏ.వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఇఇ యు.హనుమంతరావు పాల్గొన్నారు.

దేవాలయానికి లాకరు సమర్పణ

విశాలాంధ్ర-కూచిపూడి: కూచిపూడిలోని శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి అగ్రహారానికి చెందిన భాగవతుల సంపూర్ణ మహాలక్ష్మి సేఫ్ లాకర్‌ను శుక్రవారం సమర్పించారు. ఆమె తన అత్తమామలు భాగవతులు రామలింగ శాస్త్రి, రామలక్ష్మి, భర్త వేంకటాచలపతి శాస్త్రి జ్ఞాపకార్థం దేవాలయంలోని బంగారు ఆభరణాలు భద్రపరచుకోవడానికి ఈ సేఫ్ సమర్పిం చినట్లు వివరించారు. దేవాలయ పాలక మండలి సభ్యులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భద్రపరిచారు.

నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కూచిపూడి: గ్రామాలలో ఈనెల 14న నిర్వహించే నులిపురు గుల దినోత్సవం కార్యక్రమంలో మందులు పంపిణీ చేసే విధానంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి సుధా ప్రవీణ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2 నుంచి19 సంవత్సరాల వయసులోపు పిల్లలకు ఆల్బెండెజోల్ 400 ఎం.జి బిళ్లలను అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలలో, జూనియర్, డిగ్రీ కళాశాలలో పంపిణీ చేసేందుకు సిద్ధమవ్వాలని సూచించారు. మొవ్వ, నిడుమోలు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర పరిధిలోని వైద్య సిబ్బంది, మొవ్వ వైద్యాధికారి డాక్టరుఎం.వేదరాజ్, సిహెచ్‌ఓ డి శంకరరావు(మొవ్వ),, ఎం పి హెచ్ ఈఓపిశివప్రసాద్ (నిడుమోలు), హెచ్.వి. పి విజయ కుమారి, ఆరోగ్య కార్యకర్త కే రామాంజనేయులు, మండలంలోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

ఏఎస్ఐ భాగ్యవతికి అవార్డు

విశాలాంధ్ర-గుడివాడ: నిత్యం ప్రజ లకు సేవా చేయడంతో పాటు పోలీ సు విధులను నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఏఎస్ఐ భాగ్యవతికి జిల్లా ఎస్పీ జాషువా చేతల మీదుగా జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించు కుని అవార్డును అందజేయడం అభి నందనీయమని శ్రీకృష్ణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ శుక్ర వారం ఓ ప్రకటనలో తెలిపారు. భాగ్యవతికి ఈ అవార్డు రావడం గొప్ప విషయ మన్నారు. పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

లూర్దుమాత ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-గుడివాడ: 130 ఏళ్ల చరిత్ర కల్గిన వెన్ననపూడి లూర్థుమాత మహోత్సవాలు గురువారం ప్రారం భమైనట్లు వెన్ననపూడి విచారణ గురువు ఫాదర్ కూచిపూడి ప్రశాంత్ తెలిపారు. శుక్రవారం ఆయన విలే కర్లతో మాట్లాడుతూ 130 ఏళ్లక్రితం వెన్ననపూడిలో లూర్థుమాతగా మరియతల్లి దర్శనం ఇచ్చిందని తెలిపారు. అప్పటి నుంచి ఏటా మార్చి 9,10,11 తేదీల్లో నందివాడ మండలం వెన్ననపూడిలోని లూర్థుమాత మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామన్నారు. జూబిలీ గురువులు పసల థామస్, తెలాలి థామస్, పోలిశెట్టి జయరాజు, దారా బాలస్వామిలచే ప్రతేకంగా దివ్యపూజాబలి సమర్పిణ, ధర్మవిజయం నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం విజయవాడ పీఠాధిపతులు తెలగతోటి జోసఫ్ రాజారావు అధ్వర్యంలో సమిష్టి దివ్యపూజాబలి సమర్పిస్తునట్లు తెలిపారు.

55వసారి ఆర్కే రక్తదానం

విశాలాంధ్ర-గుడివాడ: జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) ఇప్పటి వరకు 55సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా అనేకమంది నాయ కులు ఆయన్ను అభినందించారు. శు క్రవారం మహిళకు అపరేషన్ నిమిత్తం కావలసిన రక్తని జనసేన నాయకుడు ఆర్‌కె అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రముఖ రక్తదాత, బ్లడ్ డొనేట్ మోటివేటర్ జనసేన నాయకులు ఆర్‌కె 55వ సారి రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. ఎన్నిసార్లు అయిన రక్తదానం చేయడం వల్ల ఎంటు వంటి ఇబ్బందులు ఉండవని మనం అందించే రక్తం మరోకరికి ప్రాణాలు కాపాడడం గొప్ప అదృష్టమన్నారు. 55వ సారి రక్తదానం చేసిన ఆర్‌కెను పలువురు దుశాల్వ, పూలమాలతో సత్కరించారు. ఈ కారక్రమంలో జనసేన నాయకులు మీరా షరీఫ్, నూనె అయ్యప్ప, గంటా అంజి, పందిళ్ల శీను, ఆర్య, జన సైనికులు పాల్గొన్నారు.

పురపాలక సంఘ కార్యాలయము-గుడివాడ

బహిరంగ వేలం నోటీసు

ఆర్.ఓ.పి.నెం. 114/2016/ఎ2 తేది. 09-03-2023

2023-24 సంవత్సరమునకు గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని షాపు రూములు, పండ్లు మరియు కూరగాయల మార్కెట్లు, చేపలు మరియు మాంసం మార్కెట్లు, గొర్రెలు మరియు మేకల వధశాలల యందు రోజువారి ఆశీలు వసూలు చేసకొను హక్కు పొందుటకుగాను **ది.18-03-2023 తేది ఉదయం 11.00 గంటల** నుండి పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో కమీషనరు గారిచే గాని లేక అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. వేలము పాటలో పాల్గోను వారు ఈ దిగువ తెల్పిన ఏ విధముగా ధరావత్తు చెల్లించి, ఆస్థి సాల్వెన్సీ సర్టిఫికెట్, ఎన్‌కంబ్రెన్సీ సర్టిఫికెట్, దస్తావేజులు ఓరిజనల్స్ దాఖలు చేయవలెను. పురపాలక సంఘమునకు ఏ విధమున బకాయిలు ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అర్హులు కారు. వేలము షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలలో రెవెన్యూ విభాగము నందు తెలుసుకొనగలరు.

వ. సం	వేలము పాట వివరములు	ధరావత్తు సొమ్ము రూ.లలో	సాల్వెన్సీ రూ.లలో
1.	గుడివాడ, నాగవరప్పాడు, బేతవోలు, పెద ఎరుకపాడు, మండపాడు మరియు మల్లాయపాలెం రోడ్, మార్టిన్ ఏరియాలలో పండ్లు మరియు కూరగాయల డైలి మార్కెట్‌పై ఆశీలు	15,000/-	5,00,000/-
2.	మాంసం, చేపట మార్కెట్, పంది మాంసం మార్కెట్ మరియు గొడ్డు మాంసం మార్కెట్ ఆశీలు	8,000/-	3,00,000/-
3	గొర్రెలు మరియు మేకల వధశాల ఆశీలు	3,000/-	40,000/-
4	షాపు రూములు (ఎస్‌పిఎస్ నార్త్ 1ఫ్లోర్) (జనరల్ కేటగిరి) 1ఎ, 2ఎ, 16ఎ,20ఎ 25ఎ, 41ఎ, (ఎస్సీ) -40 ఎ	30,000/-	50,000/-

నోట్: ఏ కారణము తెలుపకయే వేలము పాటను వాయిదా వేయుటకు గాని లేదా తిరస్కరించుటకు గాని కమీషనరు గారికి అధికారం కలదు.

కమీషనరు

గుడివాడ పురపాలక సంఘం

కండక్టర్ షాలేహ అధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-గన్నవరం: గన్నవరం ఆర్.టి.సి కండక్టర్ షాలేహ ఆధ్వర్యంలో గన్నవరం మండలం దావాజిగూడెం ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం లో అన్నదానం చేసారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ ఎంతో పెద్ద మనస్సుతో గన్నవరం ఆర్.టి.సి కండక్టర్ షాలేహ స్పందన మానసిక వికాస కేంద్రం లో దివ్యాంగులకు బిర్యానీ తో కూడిన అన్నదానం చేసారని,దివ్యాంగులను ఆదరించడం సామాజిక బాధ్యతని రజిత వెంకట్ అన్నారు.అందరి సహాయ సహకారాలతో స్పందన మానసిక వికాస కేంద్రం లో ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు,మరిన్ని సేవలను విస్తరించడానికి దాతలు ముందుకు రావాలని రజిత వెంకట్ కోరారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం అధ్వర్యంలో సావిత్రిబాయికు నివాళి

విశాలాంధ్ర-గుడివాడ: గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘ కార్యాలయంలో సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు వెంకట మల్లేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అగస్తి ఆదివిష్ణులు మాట్లాడుతూ అంటరానితనాన్ని విద్య ద్వారానే రూపుమావచ్చనే నమ్మకంతో దేశంలో మొదటి మహిళా టీచర్‌గా వందలాది పాఠశాలలు నిర్మించి విద్యాభ్యున్నతికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఎనలేనిదన్నారు. నాడు సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఫలితంగానే ఏర్పడిన అవకాశాలతో, నేడు మహి ళలు అన్ని రంగాల్లో రాణించగలుగుతున్నారన్నారు. నియోజక వర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, మహిళా విభాగా అధ్యక్షురాలు యశోద, యామిని దేవి, నాయకులు దొండపాటి వెంకటకృష్ణారావు, దివిలి అప్పలచారి, గులిపల్లి ప్రభాకర్, రాజులుపాటి మంగరాజు, దివిలి సురేష్, మచ్చ పద్మ, పుట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కృష్ణా యూనివర్సిటీలో ఫ్రెషర్స్ డే



విశాలాంధ్ర-మచిలీపట్నం: కృష్ణా యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల లో విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాంబాబు మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు జీవితం లో స్థిరపడాలంటే కేవలం సర్టిఫికెట్స్ మాత్రమే సరిపోవని పరిశ్రమ అవసరాలకు, సమాజ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలన్నారు. ప్రొఫెసర్ వై. కే. సుందర కృష్ణ మాట్లాడుతూ ఫార్మసీ రంగంను సేవా రంగంగా అభివర్ణించారు. యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కే. రామమోహనరావు మాట్లాడుతూ యూనివర్సిటీ లో సీట్స్ సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కే. రామమోహనరావును, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ వై. కే. సుందర కృష్ణను ఫార్మసీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి.

సాధించాలన్న తపనే ఉన్నత శిఖారాలకు చేరుస్తుంది

విశాలాంధ్ర-చల్లపల్లి: జీవితంలో ఏదైనా సాధించాలనే లక్ష్యమే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.బి.రవికుమార్ సూచించారు. ఈనెల 15వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను దృష్ట్యా విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రవికుమార్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని సబ్జెట్టులకు సంభందించిన పాఠ్యాంశాలు ముందుగానే పూర్తిగా చదువుకుని పరీక్షలకు సిద్ధమైతే ఎలాంటి భయాలు, అపోహలు దరిచేరవన్నారు. ఆందోళన వీడి మానసికంగా ప్రశాంతంగా పరీక్షలకు హాజరైతే అలాంటి వారికి విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థినీ, విద్యార్థుల్లో వున్న భయాలను పోగొట్టి వారిని మానసికంగా దృఢంగా తీర్చిదిద్దేందుకు విజయ క్రాంతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామప్రసాద్ అవగాహన సదస్సులు పెట్టి చైతన్యం చేయడం అభినందనీయమన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ వెల్ఫేర్ భవనానికి విరాళం

విశాలాంధ్ర-చల్లపల్లి: కృష్ణాజిల్లా విశ్రాంత పోలీసు అధికారుల వెల్ఫేర్ అసోసియేషన్..మచిలీపట్నం వారు నిర్మిస్తున్న భవన నిర్మాణానికి చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఇండీ విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ రూ. రెండు లక్షల రూపాయల సహాయాన్ని అందించారు. పురిటిగడ్డ ఐవీఎం హెూమ్ లో అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.హరి రాజేంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరావు, కోశాధికారి ఎల్.రాంబాబు, సభ్యులు ఎన్.వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావులకు ఐవీఎం సురేష్ రూ.రెండు లక్షల చెక్ ను అందచేశారు.

మసీదులు, దర్గాలకు మరమ్మతులు చేయండి

విశాలాంధ్ర-విజయవాడ: రంజాన్ మాసం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మసీదులు, మదర్సాలు, దర్గాలకు మరమ్మతులు చేయాలని కోరుతూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జాతీయ ఉపాధ్యక్షులు జమీల్ అహ్మద్ బేగ్ శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. నమాజ్ వేళలలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఇతర సంస్థలలో పని చేసే కార్మికులకు నమాజు వేళలలో వారికి పర్మిషన్ ఇప్పించవలసినదిగా కోరారు. ఈ రంజాన్ మాసంలో నిరంతరాయంగా కరెంటు, నీటి సరఫరాలో అంతరాయం చూడవలసినదిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, పెన్నుల పంపిణీ

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని పెద్దకొమెర కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం పదోతరగతి విద్యార్థులు 70 మందికి పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు అల్లు గణపతి రెడ్డి, గౌరసాని భాస్కర్ రెడ్డి అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్‌గా సేవలందిస్తున్న ఎం. వెంకట లక్ష్మి, ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఎం కీర్తన, జి.ప్రేమ కుమారిలను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బోధన, బోధనేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

కన్నులపండువగా తిరుపతమ్మ దివ్యప్రభోత్సవం



విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ అమ్మ వారి చిన్న తిరునాళ్లలో భాగంగా నాలుగోరోజు దివ్య ప్రభోత్సవం శుక్రవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకున్న రైతులు లాటరీ ద్వారా చిన్న దివ్య ప్రభకు ఎద్దులు కట్టి ముందుకు సాగారు. ఆలయ ఈఓ జీవిడి ఎన్. లీలా కుమార్, చైర్మన్. ఇంజం. కేశవరావు, వేద పండితులు, కిరణ్ శర్మ, దిలీఫ్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన. వెంకటరమణ, గోపి, సూరి బాబు ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు చేశారు. నందిగామ డివిజన్ ఏ సి పి. నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సి ఐ. నాగమురళి, పర్యవేక్షణ లో స్థానిక ఎస్ ఐ. హరి ప్రసాద్. బందోబస్త్ ఏర్పాట్లు చే శా రు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. వేల్పుల. పద్మ కుమారి. గ్రామ అభిరుద్ది కమిటీ చైర్మన్ వేల్పుల. రవికుమార్.మాజీ చైర్మన్ కాకాని. శ్రీనివాసరరావు. రంగిశెట్టి. దుర్గా రావు. మండల స మై ఖ్య అధ్యక్షురాలు. కాకాని. పద్మ. ఆలయ ఏ ఇ ఓ. లు ఉమా పతి. వేడుకొండల రావు. ఈ ఈ వై కుంట రావు. ఏ ఇ.లు రాజు. అరవింద్.సూపర్ డెంట్. శ్రీనివాస్.జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర రావు. తదితరులు పాల్గొన్నారు.

బడి మానిన పిల్లల వివరాలివ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): బడి మానిన బడిఈడు పిల్లల వివరాలను సేకరించి వారం రోజుల్లో నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బడి మానిన పిల్లల వివరాల సేకరణకు చేపట్టాల్సిన చర్యలపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీఇవో సీవీ.రేణుక, ఏపీసీ జీ.మహేశ్వరరావు, డిప్యూటి డీఇవో కే.రవికుమార్, జిల్లాకు చెందిన ఎంపీడీవో, ఎంఇవోలు, ఏపీఎంలు సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ వ్యాపారులకు సీఐ కౌన్సెలింగ్

విశాలాంధ్ర-గన్నవరం: పట్టణంలో లా అండ్ ఆర్డర్ సీఐ కనకారావు ఆధ్వర్యంలో పోలీస్ విజువల్ కార్యక్రమంలో భాగంగా రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమించడం వల్ల జరిగే ప్రమాదాలు, నో పార్కింగ్ పై అవగా హన, పాదచారులకు, వాహనదారులకు ఇబ్బం దులు కలిగించకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. లాఅండ్ఆర్డర్ ఎస్ఐలు శ్రీనివాస్, రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ మురలీకృష్ణ, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆటోవర్కర్స్ యూనియన్ ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ: పెంచిన సీఎన్జీ గ్యాస్, పెట్రోలు, డీజిల్ పెరుగుదలను నిరసిస్తూ ఏఐటియూసీ ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10:00 గంటలకు సింగ్ నగర్ పైపుల్ రోడ్ సెంటర్లో ఆటో కార్మికుల వినూత్న నిరసన కార్యక్రమం జరుగుతుందని ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు దోనేపూడి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సావిత్రిబాయి పూలేకు నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ: సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక వాంబే కాలనీలోని రెయిన్బో స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయిపూలేకు నివాళులర్పించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని వాణి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ 61వ డివిజన్ కార్యదర్శి కే రామరాజు, నగర ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ చదువు ప్రాధాన్యాన్ని వివరించిన గొప్ప సంఘసేవకురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళల హక్కుల కోసం వందేళ్ల క్రితమే పోరాడిన తొలి తరం మహిళా నేత అని కొనియాడారు. ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారని చెప్పారు. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు అన్నారు. ఆయన ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అహ్మద్ నగర్‌లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848 మే 12న భర్తతో కలిసి కింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి బహుజన పాఠశాలను ప్రారంభించారు. కేవలం నాలుగేళ్లలోనే గ్రామీణ ప్రాంతాల్లో 27 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు. తన జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన బజాజ్ ఫైనాన్స్ లి. విజయవాడ బ్రాంచ్ వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, కృష్ణాజిల్లా, పెనమలూరు(మం), యనమలకుదురు గ్రామం,శివాలయం వీధి, డోర్.నెం.23-103 కాపురస్తులు వేమూరి మల్లికార్జునరావు గారి కుమారుడు అరవింద్ గారు దిగువ షెడ్యూలు దాఖలాస్తిని ది.19-03-2021న దఖలు దస్తావేజు నెం.2910/2021 యస్.ఆర్.ఓ. పటమట ద్వారా దఖలు పొంది సర్వ హక్కులతో అనుభవించుచూ ఋణముకొరకు నాక్లయింటును సంప్రదించియున్నారు. సదరు ఆస్తి ధనేకుల సత్య నారాయణ గారికి చెందినదని ఆయన ది.09-05-2013న ఒక అన్ రిజిస్టర్డ్ వీలునామా వ్రాసి మరణించిన దరిమిలా సదరు ఆస్తి ఆయన వారసులైన భార్య, పిల్లలకు సంక్రమించగా ఆయన భార్య ధనేకుల రమాదేవి మరియు కుమారుడు ధనేకుల శ్రీనివాసరావు గారు మరణించగా సదరాస్తి మిగిలిన వారసులు మరియు శ్రీనివాసరావుగారి వారసులకు సంక్రమించినదని, ఎటువంటి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ లేదని, మేమే వారసులమని ఒక అఫడివిట్‌ను ఇచ్చి సదరు ఆస్తిని ధనేకుల రాజారావు వగైరాలు అందరూ కలసి ది.13-05-2019న విక్రయ దస్తావేజు నెం.4387/2019 యస్.ఆర్.ఓ.పటమట ద్వారా వేమూరి బిందు గారికి క్రయంచేసియున్నందున సదరు ఆస్తిని వేమూరి బిందు గారు స్వాధీనపరచుకొని సర్వ సంపూర్ణ హక్కుభుక్తము లతో అనుభవించుచూ అట్టి ఆస్తిలో నిర్మించిన గ్రీన్‌హోమ్స్ రెసిడెన్సీ గృహసముదాయములోని రెండవ ఫ్లోరును వేమూరి అరవింద్ గారికి దఖలు దస్తావేజు నెం.2910/2021 యస్.ఆర్.ఓ. పటమట ద్వారా దఖలుచేసియున్నారు. అట్టి ఆస్తిని సదరు అరవింద్‌గారు ఎల్.ఐ.సి.హెచ్.ఎఫ్.యల్. వారికి తనఖాగా ఉంచి ఋణం పొందియున్నారు. సదరు ఆస్తిని మరల నాక్లయింటు వద్ద తనఖాగా ఉంచి ఋణం కొరకు సంప్రదించి యున్నందున అట్టి ఆస్తిపై మాక్లయింటు ఋణంమంజూరు చేయుచున్నందున సదరు ఆస్తిపై గాని, మంజూరుచేయు ఋణముపై గాని ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజులలోపు వ్రాతపూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్కృది ఆస్తిగా భావించబడును మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు, వగైరాలు మాక్లయింటు హక్కులను బైండు చేయబడవు.

ఎ- షెడ్యూలు: కృష్ణాజిల్లా విజయవాడ రి.డి. పటమట సబ్.డి. పెనమలూరు(మం),యనమలకుదురు గ్రామ రీ సర్వే నెం: 14, అసెస్మెంట్ నెం:7333,డోర్ నెం. 15-387 చ.207-84లు స్థిరాస్తికి **హద్దులు, తూర్పు:** సజ్జా నాగమల్లేశ్వరి గారి ఆస్తి, అ34-9లు,**దక్షిణం:**సజ్జా నాగమల్లేశ్వరి గారి ఆస్తి, అ.53-10లు, **పడమర:**పంచాయతీరోడ్డు,అ34-9లు.**ఉత్తరం:**పంచాయతీ రోడ్డు, అ.53-10లు, ఈ హద్దులు మధ్య చ. గ.207. 84లు అవిర్భిక్షప్త జాయింట్ హక్కునకు రాగల చ.గ.55లు స్థలము.

బి-షెడ్యూలు:పై ఎ-షెడ్యూలు నెంబర్లు దాఖలా సదరు మొత్తం స్థలంలో గల "గ్రీన్ హోమ్స్ రెసిడెన్సీ" అను పేరుగల గృహ సముదాయమునందలి సెకండ్ ఫ్లోర్ మొత్తంలో నిర్మించబడిన ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌కు **హద్దులు. తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** కామన్ కారిడార్, స్టెప్స్ మరియు లిఫ్ట్, ఈ హద్దుల మధ్య చ.అ.1722లు ప్లింతేరియా గల ఫ్లాటున్నూ, యావద్విశిష్టములతో సహా.

సాంబేలు అంజనేయ ప్రసాద్, అడ్వకేట్

AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ.సెల్: 9949533987

విజయవాడ. తేది: 10-03-2023

గంజాయి అక్రమ రవాణా నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-కంచికచర్ల: గంజాయి కేసుల్లో నిందితుడు చీపురుపల్లి సింహాచలం నాయుడుని అరెస్టు చేసినట్లు ఏసీబీ జీ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నందిగామ, కంచికచర్ల ఎస్‌ఐలు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి మూడేళ్లుగా పరారీలో ఉన్న 334 కేజీల గంజాయిని అక్రమంగా రవాణా చేసిన ప్రధాన నిందితుడు, సూత్రధారుడైన విశాఖ జిల్లా వాసి సింహాచలం నాయుడిపై నిఘా ఏర్పాటు చేసి వేపగుంట గ్రామం, పెందుర్తి మండలంలో పట్టుకొని అరెస్ట్ చేసినట్లు వివరించారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరసనున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా మిక్ ఫెస్ట్ 2023

విశాలాంధ్ర-కంచికచర్ల: మిక్ కాలేజీ ఆఫ్ టెక్నాలజీ వార్షికోత్సవ వేడుకలు మిక్ ఫెస్ట్ శుక్రవారం కళాశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు వివిధ రకాల ఆటలు, ఆహారం, ఫోటోగ్రఫీ, వంటి వివిధ రకాల స్టాల్స్ నిర్వహించి వారి వ్యాపార నైపుణ్యాలను ప్రదర్శించారు. మిక్ కళాశాల విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. హైదరాబాద్ కు చెందిన రిథమ్ మ్యూజిక్ బ్యాండ్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం అందరినీ అలరించింది. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కళాశాల అన్ని విధాలా తగిన సౌకర్యాలను కల్పిస్తున్నదని కళాశాల సి.ఈ. ఓ డి. పాండురంగా రావు తెలిపారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాభివృద్ధికై పలు రకాల శిక్షణా కార్యక్రమాలను కళాశాలలోనే నిర్వహించి, వారి ఉపాధి అవకాశాలను ఎంతగానో మెరుగు పర్చినట్లు కళాశాల మేనేజ్ మెంట్ మెంబర్ ఎం. సుహాస్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల సర్వతో ముఖాముఖి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల యాజమాన్యం అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అకడెమిక్స్ డాక్టర్ వంశీ కిరణ్, మిక్ ఫెస్ట్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, వివిధ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా శ్యామ్

విశాలాంధ్ర-నందిగామ: కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులుగా కర్ల శ్యామ్ కుమార్ (పొక్కునూరు), పెసరమల్లి శ్యామ్ బాబు(రాఘవాపురం)లను నియమిస్తూ ఎన్.టి.ఆర్. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొర్రా కిరణ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆమోదంతో వీరిద్దరినీ నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. డీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కల ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మంద వజ్రయ్య, కనకపుడి వెంకటేశ్వరరావు, వేల్పుల శివకృష్ణ పాల్గొన్నారు.

విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యం

విశాలాంధ్ర-విజయవాడ: సమాజంలో మహిళలు వివక్షతను ఎదుర్కొవడం విద్యతోనే సాధ్యం అవుతుందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అన్నారు. సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం దాసరిభవన్‌లో సావిత్రిబాయి పూలే 126 వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న జన్మించారని చెప్పారు. భారతీయ సంఘ సంస్కర్త, రచయిత్రిగా సమాజాన్ని చైతన్యం చేసే రచనలు చేశారన్నారు. భర్త జ్యోతిరావ్ పూలేతో కలిసి నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిశారని కొనియాడారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని చెప్పారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారని తెలిపారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని పేర్కొన్నారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అన్నారు. ఆమె 1897 మార్చి 10వతేదీన మరణించారని చెప్పారు. ఈ సందర్భంగా మహిళలకు చట్ట సభలలో 33% రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు తమ్మిన దుర్గ, దుర్గాసి రవణమ్మ, డి.పుష్ప, బి.శాంత, ఏఐవైఎఫ్ నాయకులు లంకా గోవింద రాజులు, లంకే సాయి, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం.సాయి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

గుణదల పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: గుణదల పోలీస్ స్టేషన్ కొత్త భవనాన్ని ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా టాటా, మల్లాది విష్ణు శుక్రవారం ప్రారంభించారు. మాచవరం పోలీస్ స్టేషన్‌పై అంతస్తులో ఉన్న గుణదల పోలీస్ స్టేషన్‌ను మధునగర్ వీవీ నరసరావు వీధిలోని అద్దె భవనంలో ఏర్పాటు చేశారు. సీపీ మాట్లాడుతూ గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండాలని స్టేషన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గుణదల పోలీస్ స్టేషన్ కార్యకలాపాలను ఇక్కడి నుంచే జరుగుతాయని, గుణదల, మధురనగర్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టినట్టు చెప్పారు. గుణదల పోలీస్ స్టేషన్ ఏర్పాటు తో క్రైంరేటు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డీజీపీ ఆదేశాల మేరకు మూడు నెలల నుంచి యాంటీ గంజాయి కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఎన్టీఆర్ కమిషనరేట్‌లో 80 కేసులు నమోదు చేసి, 230 మంది అరెస్ట్ చేశామన్నారు. చింతపల్లి, పాడేరు ఏజెన్సీల నుంచి గంజాయి ఇక్కడకు తీసుకొచ్చి సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. యాంటీ గంజాయి కార్యక్రమంలో పోలీసులతో పాటు ఎస్ఈబి కుడా పనిచేయడంతో మంచి ఫలితాలు అందుతున్నాయని తెలిపారు. ఈస్ట్ జోన్ డీసీపీ విశాల్ గున్నీ, ట్రైనీ ఐపీఎస్ నచికేత్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, ఏ.ఆర్.ఏ. డీసీపీ కె.శ్రీనివాసరావు, సెంట్రల్ ఏ.సి.పి. ఖాదర్ బాషా, సౌత్ ఏ.సి.పి. డాక్టర్. బి.రవికిరణ్, గుణదల ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభ ధ్వంసం దుర్మార్గం: తాతయ్య

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: స్థానిక తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్లల్లో భాగంగా పుట్టింటి గ్రామం అనిగండ్లపాడు నుంచి పసుపు, కుంకుమ బండ్లతో పాటు టీడీపీ తరపున వల్లంశెట్టి నాగకృష్ణ ప్రభ ఏర్పాటు చేసుకొని అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లి పూజలు ముగించుకొని తిరిగి వచ్చే క్రమంలో మునేరు వంతెన వద్ద వైసీపీ కార్యకర్తలు దాడి చేశారు. ట్రాక్టర్‌ను ధ్వంసం చేశారు. ఆ సమయంలో మహిళలను దుర్భాలాడి ట్రాక్టర్‌కు కట్టిన ప్రభను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య శుక్రవారం అనిగండ్లపాడు వెళ్లి నాగకృష్ణను పరామర్శించి దాడి జరిగిన ట్రాక్టర్‌ను పరిశీలించారు. ఈ చర్యలు హర్షణీయం కాదన్నారు. ఏదైనా ఉంటే రాజకీయంగా చూసుకోవాలి తప్ప ఇటువంటి ఘటనలు చేయడం సరికాదన్నారు. దీనిపై పోలీసులు కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అత్తులూరి అచ్చుతరావు, తొట్టెంపూడి మురళి, పొందూరు సుధాకర్, పొందూరు చంద్రశేఖర్, వున్నం గోపి మనోహర్, తోట గోపీ ఉన్నారు.

సాంకేతికతతో వేగవంతమైన మార్పులు



విశాలాంధ్ర-పెనమలూరు: సాంకేతికతను అందిపుచ్చుకోవటం ద్వారా విజ్ఞానం అభివృద్ధి చెంది వేగవంతమైన మార్పులు జరుగుతాయని ముఖ్య అతిథి, రక్షణ విభాగం స్వతంత్ర డైరెక్టర్ శివమకుటం అన్నారు. కానూరు పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో సితార్ 2023 రెండు రోజుల టెక్ ఫెస్టును శుక్రవారం ప్రారంభించారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుంచి సుమారు 3500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. శివమకుటం మాట్లాడుతూ ట్రెండింగ్ లేటెస్ట్ టెక్నాలజీ పై, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడంలో విద్యార్థులను శక్తివంతం చేయడానికి పరిశ్రమల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు టెక్నికల్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌ను అలవర్చుకోవాలని సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సి హెచ్ నాగేశ్వరరావు అన్నారు. అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, ప్రిన్సిపల్ కే శివాజీ బాబు వివిధ విభాగాల అధిపతులు అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ-కనెక్ట్ విధానంలో చంద్రబాబు భేటీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనలతో పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఎం.ఎస్ బేగ్ అధ్వర్యంలో యువత, న్యాయవాదులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్యులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ-కనెక్ట్ కార్యక్రమం ద్వారా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర భవిష్యత్ కోసం భావితరాల కోసం యువత, న్యాయవాదులు, ఐటిడిపి చాంపియన్స్, ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలు సూచనలు చంద్రబాబు పంచుకొన్నారు. డాక్టర్లు కె.వెంకటేశ్వరరావు, బాజీ, ఆర్. సి బోర్, మోయిన్ బేగ్, న్యాయవాదులు సరిపల్లి అశోక్, సయ్యద్ అల్తాఫ్ అహ్మద్, చుంచు శ్రీధం, తాడిబోయిన శ్రీనివాసు, నీలం మనోజ్,పెండ్యాల కొండలరావు చింతల వెంకట్రావు, పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ, పశ్చిమ తెలుగు యువత రాళ్లపూడి మాధవ, గాలేశ, తాజుద్దీన్, తెలుగు యువత ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యుడు సన్నిధి పరంధామయ్య మృతి

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ సభ్యుడు సన్నిధి పరంధామయ్య(57) శుక్రవారం రాజీవ్ నగర్‌లోని తన ఇంటి వద్ద మృతి చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పరంధామయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 25 సంవత్సరాల నుంచి కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. కృష్ణలంక నెహ్రూనగర్ ప్రాంతంలో యువజన సమాఖ్య కార్యకర్తగా పార్టీలో చేరి, తదనంతరం పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శిగా పనిచేశారు. విజయవాడ టాక్సీ వర్కర్స్ యూనియన్ నిర్వహణలో చురుకైన పాత్ర నిర్వహిస్తున్నారు. పరంధామయ్య మరణ వార్త తెలియగానే సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఇంటి వద్ద ఉన్న భౌతికకాయం పై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. టాక్సీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు, నగర పార్టీ కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, టాక్సీ వర్కర్స్ యూనియన్ నాయకులు జల్డి చిన్నారావు, ఆరంభ కనకారావు, పట్నాల నూకరాజు, పీత రాజు, ఎం.వి.రమణ, కూరాకుల రవి, టాక్సీ స్టాండ్ నాయకులు అబ్దుల్ ఖుద్దూస్, మాదాడ సాంబయ్య, స్థానిక డివిజన్ పార్టీ కార్యదర్శి కోరే వెంకటేశ్వరరావు 17 వ డివిజన్ కార్యదర్శి సయ్యద్ సుభానీ, 18వ డివిజన్ సహాయ కార్యదర్శి కూరాకుల స్టాలిన్, కోశాధికారి పాశం ఆంజనేయులు, సంగుల నాగబాబు, ఉస్తేల. రాహేల్ బాబు, కూరాకుల మునేష్, తోట ప్రవీణ్ తదితరులు పరందామయ్య భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళి అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నులిపురుగు నివారణపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-తిరువూరు: విద్యార్థులు నులిపురుగులు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు వివరించాలని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ ఎం కృపారాణి తెలిపారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పంచాయతీ కమిషనర్ డి బాలకృష్ణ, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల హెచ్‌ఎం పాల్గొన్నారు.

రైతులకు శాశ్వత భూహక్కు పత్రాల మంజూరు

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలోని నాలుగు గ్రామాల్లో జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పత్రాలు మంజూరైనట్లు తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి ప్రసన్న లక్ష్మీ తెలిపారు. శుక్రవారం మండలంలో రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో ఈకేవైసీ పరిశీలనలో భాగంగా ఆర్డీవో రైతులకు రీ సర్వే ప్రయోజనాలను వివరించారు. ముష్టికుంట్ల, చిట్లేల, వామకుంట్ల, ఆంజనేయపురం గ్రామాల్లో 1946 మంది రైతులకు వచ్చిన భూహక్కు పత్రాల పంపిణీ జరగబోతుందని, భూరక్ష కింద పొలాల సరిహద్దు రాళ్లు పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఉచితంగా రాళ్లు ఏర్పాటు చేస్తున్నందున రైతులు సహకరించి పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. తహసీల్దారు సురేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

ఆకుముడత పురుగుతో దిగుబడి తగ్గుదల

విశాలాంధ్ర-తిరువూరు: వరి పైరులో ఆకుముడత పురుగు ఆశిస్తే దిగుబడి గణనీయంగా తగ్గుతుందని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ అధికారి డి శ్రీని వాసరావు రైతులకు సూచించారు. మేలైన యాజమాన్య పద్ధతులపై పొలంబడి కార్యక్రమంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన మునుకుళ్ళ గ్రామంలో రైతులకు వరి పైరులలో సస్యరక్షణ చర్యలను వివరించేందుకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తిరువూరు ఏడిఏ కెనడి, జిల్లా రైతు శిక్షణ కేంద్ర వ్యవసాయ అధికారి సత్యవతి, ఏవో పద్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

తిరునాళ్లలో వృద్ధురాలి మృతి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులో జరుగుతున్న తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్లలో అపశృతి చోటుచేసుకుంది. తాత్కాలిక కేశ ఖండన శాల వెనుక భాగాన గుంటూరుకు చెందిన దార్ల బ్రహ్మేశ్వరి (70) శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు స్థానిక ఎస్ఐ హరిప్రసాద్‌కు సమాచారమిచ్చారు. ఈ విషయాన్ని గుంటూరులోని వారి బంధువులకు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి

విశాలాంధ్ర-విస్సన్నపేటటౌన్: భారతదేశపు తొలి ఉపాధ్యాయురాలు, దళిత మహిళా విద్యకు ఆద్యురాలు సావిత్రీబాయి పూలేకు విస్సన్నపేటలో దళితసంఘాల నాయకులు శుక్రవారం నివాళులర్పించారు. ఆమె వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో చిత్రపటానికి పూలమాల వేసి, మహిళల విద్యావ్యాప్తికి ఆమె చేసిన కృషిని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో దళిత, బహుజనసంఘాల నేతలు డి.హరినాధ్, వి.నాగరాజు, గుడ్దల రాంబాబు, జ్ఞానరత్నం, బ్రహ్మం, జయకర్, దేవకాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా విజయాలు సాధించాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: పదోతరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా విద్యనభ్యసించి, విజయాన్ని సాధించాలని ఏలూరు జిల్లా విద్యుత్ విజిలెన్సు శాఖ సీఐ మల్లూరి వెంకటేశ్వరరావు సూచించారు. మండలంలోని నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పజ్జూరి రమేష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ మందుల పంపిణీ

విశాలాంధ్ర-విస్సన్నపేటటౌన్: జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డా.విజయలక్ష్మి సూచించారు. ఆమె విస్సన్నపేటలోని అన్ని విద్యాలయాల్లో ఆరోజు విద్యార్థులకు అందించాల్సిన ఆల్బెండోజైల్ మాత్రలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనెల 14వ తేదీన జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని 19 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన సుమారు 1400మంది బాలలకు వీటిని అందించనున్నామన్నారు. ప్రతి ఆరు మాసాలకు ఈ మందును విద్యాలయాల్లోని విద్యార్థులందరికీ అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆమెతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాల ప్రారంభం

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని తునికిపాడులో శుక్రవారం రూ.76.3 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలను తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ. రక్షణ నిధి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావులతో కలిసి ప్రారంభించారు. ఎంపీపీ గోగులమూడి. శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట. శామ్యూల్, గ్రామ సర్పంచ్ నిడికొండ. మాధవి ,ఎంపీటీసీ విజయమ్మ, మండల పార్టీ అధ్యక్షులు చావ. వెంకటేశ్వరావు, వైసీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చెరుకు నరసారెడ్డి, ఏ. కొండూరు జెడ్పిటిసి భూక్య గనియ, ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, తహసీల్దార్ జీ బాలకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ డీఈ చక్రవర్తి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన నెమలి బ్రహ్మోత్సవాలు



విశాలాంధ్ర-గంపలగూడెం: ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం నెమలి శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం శ్రీ వేణుగోపాల స్వామి పవళింపు సేవ నిర్వహించారు. స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి గోపాలచార్యులు ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. అనంతరం పవళింపు సేవ నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి దాసరి. శ్రీరామ వరప్రసాద్ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కావూరి. శశిరేఖ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆరు రోజులు పాటు వైభవంగా నిర్వహించిన శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవాలు పవళింపు సేవతో దిగ్విజయంగా ముగిశాయి.

రైల్వే క్లెయిమ్స్ మెంబర్‌గా ప్రసాద్

విశాలాంధ్ర- విజయవాడ, (గాంధీ నగర్): దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పిసిసిఎం) జి. జాన్‌ప్రసాద్ రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (ఆర్‌సిటి) అమరావతి బెంచ్‌లో టెక్నికల్ మెంబర్‌గా ఎంపి కయ్యారు. 2019 జూన్ నుండి పిసిసిఎంగా ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐ.ఆర్.టి.ఎస్)1986 బ్యాచ్‌కి చెందిన అధికారి. దక్షిణ మధ్య రైల్వేలో పిసిసిఎంగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు కర్ణాటకలోని హుబ్లీ లోని నైరుతి రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా పనిచేశారు. ఆయ నకు రైల్వేలో వాణిజ్య, కార్యకలాపాలు, క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లలో అపారమైన అను భవముగల అధికారిగా గుర్తింపు పొందారు. ఇటీవల దక్షిణ మధ్య రైల్వేలో అన్‌రిజ ర్వ్‌డ్ టికెటింగ్ విధానంలో డిజిటలైజేషన్ చేసే ప్రక్రియలో విశేషంగా కృషి చేశారు.

ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నెం. జి.3069
డోర్ నెం. 40-4-5ఎ, జాస్తి వెంకటరత్నం వీధి, లబ్బీపేట, విజయవాడ-520 010.
ఫోన్: 0866-2172530, 2472630

మహాజన సభ నోటీసు
(ఎ తరగతి సభ్యులకు మాత్రమే)

ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ (నెం.జి 3069) డోర్ నెం. 40-4-5ఎ, జాస్తి వెంకటరత్నం వీధి, లబ్బీపేట, విజయవాడ-520 010, వారి మహాజనసభ సమావేశము **ది. 26-03-2023 ఆదివారము ఉదయం 10 గంటలకు** బ్యాంకు కార్యాలయ ఆవరణలో ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ బ్యాంకు నందలి 'ఎ' **తరగతి** సభ్యులందరూ మహాజన సభలో పాల్గొని మహాజన సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

చర్చనీయాంశములు

1. వాయిదా మీరిన బకాయిల జాబితాలను సమీక్షించుట.
2. పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన సభ్యత్వములను ఆమోదించుట.
3. పాలకవర్గము వారిచే వాపసు చేయబడిన షేర్లను అమోదించుట.
4. పాలకవర్గము వారిచే సభ్యులకు మంజూరు చేయబడిన ఋణములను సమీక్షించుట.
5. 2023-2024 సం॥నకు బ్యాంకు లెక్కలు తనిఖీ చేయుటకు, స్టాట్యూటరీ ఆడిటర్ మరియు కాన్‌కరెంట్ ఆడిటర్‌లను నియమించి, వారి ఫీజులను నిర్ణయించుట.
6. ఛైర్మన్‌గారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములు

పాలకవర్గం వారి అనుమతితో...

విజయవాడ
10-3-2023

వల్లభనేని రవి
ముఖ్య కార్యనిర్వహణాధికారి

గ్రామ పంచాయితీ కార్యాలయము, అల్లూరు
వీరులపాడు మండలం, ఎన్టిఆర్‌జిల్లా
టెండరు ప్రకటన తేది : 10-03-2023

ఎన్‌టిఆర్ జిల్లా, వీరులపాడు మండలం, అల్లూరు గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై ది. 01.04.2023 నుండి 31.03.2024 వరకు అనగా ఒక ఆర్థిక సంవత్సరానికి ది. 14.03.2023 మధ్యాహ్నం గం.12.00లకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి గారిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం గం.1.30లకు అప్పటి వరకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు ముందుగా దరఖాస్తు చేసుకుని, కార్యాలయం వారిచే నిర్ణయించబడిన టెండరు దరఖాస్తు కొనుగోలు చేసుకుని టెండరు ధరావత్తు దిగువ తెలిపిన మొత్తం చెల్లించి రసీదును టెండరు దరఖాస్తునకు జతపరచవలెను. టెండర్లు ఆమోదించుటకు, తిరస్కరించుటకు మరియు నిలుపుదల చేయుటకు పూర్తి అధికారం గ్రామ పంచాయితీకి కలదు. ఇతర వివరాలు గ్రామ పంచాయితీ కార్యాలయంలో పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	కాలము	ధరావత్తు
1	పారిశుధ్య సిబ్బంది-3	ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు	1000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	"	1000/-
3.	ట్యాంకు ఆపరేటింగ్-1	"	1000/-

గమనిక: 1). గ్రామ పంచాయితీ నిధుల లభ్యత మేరకు చెల్లింపులు చేయబడును.
2). గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సం/- శ్రీమతి బి.రాణి, సర్పంచ్, అల్లూరు
సం/- శ్రీ ఎ.సురేష్‌బాబు, కార్యదర్శి, అల్లూరు

గ్రామ పంచాయతీ కార్యాలయము - కోర్లమండ
విస్సన్నపేట మండలం, యన్.టి.ఆర్.జిల్లా
ఆర్.సి.నెం : నిల్/2023 **టెండర్ ప్రకటన** తేది : 10-03-2023

ఎన్.టి.ఆర్ జిల్లా, విస్సన్నపేట మండలం, **కోర్లమండ** గ్రామ పంచాయితీ నందు **2023-2024** సంవత్సరమునకు అనగా **ది.01-04-2023** నుండి **ది.31.03.2024** వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారి వేతనంపై దిగువ తెలిపిన విధులు నిర్వర్తించుటకు గాను **ది. 17.03.2023 శుక్రవారం మధ్యాహ్నం 3గం॥లకు** పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు సాయంత్రం 4గం॥లకు హాజరైన టెండర్లు దారుల సమక్షంలో తెరవబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనివేళల యందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరము	కావలసిన వ్యక్తుల సంఖ్య	పని కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ	01	01-04-2023 టు 31-03-2024	1000/-
2.	వీధి లైట్లు నిర్వహణ	01	01-04-2023 టు 31-03-2024	1000/-

గమనిక :- 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీలో నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

శ్రీమతి దేవరం విజయకుమారి, సర్పంచ్, కోర్లమండ గ్రామపంచాయితీ
యల్. ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి, కోర్లమండ గ్రామపంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయము - తాతకుంట్ల
విస్సన్నపేట మండలం, యన్.టి.ఆర్.జిల్లా
ఆర్.సి.నెం : నిల్/2023 **టెండర్ ప్రకటన** తేది : 10-03-2023

ఎన్.టి.ఆర్ జిల్లా, విస్సన్నపేట మండలం, **తాతకుంట్ల** గ్రామ పంచాయితీ నందు **2023-2024** సంవత్సరమునకు అనగా **ది.01-04-2023** నుండి **ది.31.03.2024** వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారి వేతనంపై దిగువ తెలిపిన విధులు నిర్వర్తించుటకు గాను **ది. 16.03.2023 గురువారం మధ్యాహ్నం 3గం॥లకు** పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు **సాయంత్రం 4గం॥లకు** హాజరైన టెండర్లు దారుల సమక్షంలో తెరవబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనివేళల యందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరము	కావలసిన వ్యక్తుల సంఖ్య	పని కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ	01	01-04-2023 టు 31-03-2024	1000/-
2.	వీధి లైట్లు నిర్వహణ	01	01-04-2023 టు 31-03-2024	1000/-

గమనిక :- 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీలో నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

శ్రీమతి ప్రొద్దుటూరి వెంకటేశ్వరమ్మ, సర్పంచ్, తాతకుంట్ల గ్రామపంచాయితీ
యల్. ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి, తాతకుంట్ల గ్రామపంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయము - నరసాపురం
విస్సన్నపేట మండలం, యన్.టి.ఆర్.జిల్లా
ఆర్.సి.నెం : నిల్/2023 **టెండర్ ప్రకటన** తేది : 10-03-2023

ఎన్.టి.ఆర్ జిల్లా, విస్సన్నపేట మండలం, **నరసాపురం** గ్రామ పంచాయితీ నందు **2023-2024** సంవత్సరమునకు అనగా **ది.01-04-2023** నుండి **ది.31.03.2024** వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారి వేతనంపై దిగువ తెలిపిన విధులు నిర్వర్తించుటకు గాను **ది. 16.03.2023 గురువారం మధ్యాహ్నం 3గం॥లకు** పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు **సాయంత్రం 4గం॥లకు** హాజరైన టెండర్లు దారుల సమక్షంలో తెరవబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనివేళల యందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరము	కావలసిన వ్యక్తుల సంఖ్య	పని కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ మరియు వీధిలైట్ల నిర్వహణ	01	01-04-2023 టు 31-03-2024	1000/-
2.	ట్యాంక్ ఆపరేటర్	01	01-04-2023 టు 31-03-2024	1000/-

గమనిక :- 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీలో నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

శ్రీమతి మరపోగు నాగమణి, సర్పంచ్, నరసాపురం గ్రామపంచాయతీ
యల్. ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి, నరసాపురం గ్రామపంచాయతీ